ఉత్తర వియత్నాంకు రష్యా అందచేస్తున్న ఆయుధ సహాయం సరిగా సరఫరా అవకుండా చైనా అడ్డంకులను కల్పిస్తున్నందు వల్ల చైనా, రష్యా సరిహద్దు నుంచి ఈ సైనిక సరఫరాలను నేరుగా ఉత్తర వియత్నామ్‌కు తీసుకొని వెళ్ళే ఏర్పాట్లు చేయబడినాయని అమెరికా గూఢచారి వర్గాలు తెలుపుతున్నాయి.

హనోయ్ సోవియెట్ ఆయుధ సహాయాన్ని చైనా ప్రవేశం లేకుండా నేరుగా పొందే ఏర్పాట్లను చేసుకున్నదని అమెరికా గూఢచారి వర్గాలు అందచేసిన వార్తను అమెరికన్ అధికారులు ధృవీకరించారు.

అమెరికా గూఢచారి సంస్థలు పసిఫిక్ ప్రాంత వ్యవహారాలను చూసే అధికారి మేజర్ జనరల్ చెస్టర్ జి. పీటర్సన్ చైనా మీదుగా ఉత్తర వియత్నామ్‌కు, రష్యన్లు ఎంచే సైనిక సామగ్రిని తీసుకొని వెడుతున్నారని ధృవీకరించారు జనరల్ పీటర్సన్ సెనెట్ కమిటీ సమావేశంలో ఈ విషయాన్ని చెప్పారు. రష్యా హనోయ్‌కి సరఫరా చేసే ఆయుధ సామగ్రిని కొంత చైనీయులు దొంగిలించడం ప్రారంభించారట.

చైనా-సోవియెట్ సంబంధాలు పూర్తిగా క్షీణించాయని జనరల్ పీటర్సన్ తెలిపారు.

చైనా మీదుగానే రైలుమార్గాల్లో 25 శాతం మేరకు రష్యా ఇతర తూర్పు యూరప్ దేశాలు పంపే సైనిక సామగ్రి, ఇతర సరఫరాలు చేరుతున్నాయి.

సోవియెట్ యూనియన్ హనోయ్‌కి చేసే సరఫరాలు పక్షపాతంగా అందకుండా చైనా అడ్డంకులు కల్పిస్తున్నదని ఈ మధ్య బహిరంగంగానే మాస్కో విమర్శించింది. సోవియెట్ చైనా సరిహద్దులో రష్యన్ అధికారుల నుంచి నేరుగా ఉత్తర వియత్నామ్‌కు తమకు పంపే సామగ్రిని తీసుకొని వారే ఉత్తర వియత్నాంకు చేరవేసుకుంటున్నారు.

## అణుశక్తి పరిశోధనలు

### క్యూబా సైంటిస్టులకు రష్యాలో శిక్షణ

హవానా, సెప్టెంబర్ 21— అణుశక్తి శాంతియుత ఉపయోగాలను గురించి పరిశోధనలను జరుపడంలో సోవియెట్ యూనియన్ క్యూబా సైంటిస్టులకు సౌకర్యాలను కల్పిస్తుందని క్యూబా అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు.

క్యూబాకో ఒక అణు రియాక్టర్‌ను సోవియెట్ నిపుణులు నిర్మిస్తారు. రెండు పరిశోధనా కేంద్రాలను ఏర్పాటుచేస్తారు.

## శతాధిక వృద్ధురాలి కాలధర్మం

ఇంగోర్, సెప్టెంబర్ 21— 101 వసంత్సరాలు దాటినుంగిం శ్రీమతి లక్ష్మీబాయి నిన్న ఇక్కడ కాలధర్మం చెందారు. శ్రీమతి లక్ష్మీబాయి అహిందూరత్న బైరవ మహాదేవ అధ్యక్షులు శ్రీ జ్వాలా మార్కండేయ.

కేంద్ర పాలిత ప్రాంతమైన లక్షద్వీపులో పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని ఆ దీవులనుంచి ఎన్నికైన పార్లమెంటు సభ్యుడు శ్రీ మహమ్మద్ సయ్యద్ కోరినట్లు కాంటక్ట్ వార్త.

## చెవిటివారికి శుభవార్త!

అత్యాధునికమైన ట్రాన్సిస్టర్ హియరింగ్ ఎయిడ్స్ మేము అమ్ముతాము

కూడ నవహాదాన్ 1967 సెప్టెంబరు 24, 25 మరియు 26 తేదీలలో ప్రేమదరంలో వుంటుంది. కాబట్టి ఆఫీసు ఎదుటగానున్న బంగర్ శేవ్ వద్ద వారిని కలవగలరు.

తిరిగి రోజున చూచుటకు అవకాశము మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే

మోడరన్ రేడియో కంపెనీ.

మద్రాసు-10.

(స్థానికం: 1948).

## అహమ్మద్‌నగర్‌లో బుధవారం రాత్రి ప్రశాంత స్థితి

అహమ్మద్‌నగర్, సెప్టెంబర్ 21— నిన్న మధ్యాహ్నం 18 గంటలపాటు కర్ఫ్యూ విధించిన తర్వాత అహమ్మద్‌నగర్‌లో రాత్రి పరిస్థితి ప్రశాంతంగానే వున్నది.

నిన్న ఉదయం కర్ఫ్యూను తొలగించిన నిమ్మట రెండుచోట్ల రాళ్ళు విసరిన సంఘటనలు జరిగిన నిమ్మట తిరిగి కర్ఫ్యూను విధించారు.

## ఇజ్రాయెల్ కాల్పులలో నలుగురి మృతి

### 14 మంది గాయపడినట్టు ఈజిప్టు సైనిక ప్రతినిధి ప్రకటన

కయిరో, సెప్టెంబర్ 21— సూయెజ్ కాలువ దక్షిణ ఒడ్డుప్రాంతం పటగాలమీద ఇజ్రాయెల్ సైనికులు రెండుసార్లు కాల్పులు జరిపి నలుగురిని చంపారని, 14మందిని గాయపరచారని ఈజిప్టు సైనిక ప్రతినిధి నేడు తెలిపాడు.

ఇజ్రాయెల్ జరిపిన శతమ్ని కాల్పులవల్ల రెండు ఇండు కూడా దెబ్బతిన్నాయట.

## అమెరికా నుంచి గోధుమ కొనుగోలు

### 3,28,700 టన్నులను ఖరీదు చేయడానికి అనుమతి

వాషింగ్టన్, సెప్టెంబర్ 21— సెప్టెంబర్ 26 నుంచి 1968 జనవరిలోగా భారతదేశం 3 28,700 మెట్రిక్ టన్నుల గోధుమను ఖరీదు చేయడానికి అమెరికా వ్యవసాయ శాఖ అనుమతి ఇచ్చింది.

సెప్టెంబర్ 12 వ తేదీన చేసిన తన ఒప్పందం క్రింద ఇంకా కొనవలసివున్న ధాన్యాన్ని ఖరీదు చేయడానికిగాను అమెరికా ఈ అనుమతిని ఇచ్చింది. భారతదేశం క్రితం నెల 263 వేల టన్నుల ఆహార ధాన్యాలను ఖరీదు చేసింది.

అమెరికాలో ఇండియా రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ ఉపప్రధాని మురార్జీ దేశాయీని వాషింగ్టన్‌లో కలుసుకున్నారు. సమితిలో ఇండియా శాశ్వత ప్రతినిధి శ్రీ పార్థసారథిని కూడా (మధ్యవారు) చిత్రంలో చూడవచ్చు

# ఇండో-జపాన్ ఆర్థిక సహకారంలో చిక్కులు

## పరిశీలనకు స్థాయీ సంఘాన్ని ఏర్పాటు చేయాలని వాణిజ్యవేత్తల నిర్ణయం

టోక్యో, సెప్టెంబర్ 21—

ఇండో-జపాన్ ఆర్థిక సంబంధాల భవిష్యత్తులో ఉత్పన్నం కాగల సమస్యలను పరిశీలించడానికి సంయుక్తంగా స్థాయీ సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఉభయ దేశాల వ్యాపారుల తొలి సంయుక్త సమావేశం నిర్ణయించింది.

ఈ సమావేశం ముగిసిన తర్వాత విడుదలైన సంయుక్త ప్రకటనలో రెండు దేశాల మధ్య ఆర్థిక సహకారం మరింత సన్నిహితంగా వుండాలని, ఇది రెండు దేశాల అభ్యున్నతికి, సంక్షేమానికి మాత్రమేగాక ఆసియా ప్రాంతంలో సుస్థిర శాంతికే అత్యవసరమని ఉద్ఘాటించారు.

ఇండియా, జపాన్‌లమధ్య ఆర్థిక సహకారం పెంపొందడానికి రెండు పక్షాలు తమ ప్రభుత్వాల తోడ్పాటుతో అన్నివిధాల ప్రయత్నించాలని అయన అన్నారు.

ఈ మూడు రోజుల సమావేశంలో ఆసియా ప్రాంతంలో అర్థిక సహకారంలో రెండు దేశాలమధ్య అర్థిక సహకారాన్ని గురించి చర్చించారు.

జపాన్‌లో ఇండియా ఒక పెట్టుబడి కేంద్రాన్ని నెలకొల్పాలని ఈ సమావేశంలో సూచించారు ఈ ప్రతిపాదన భారత ప్రభుత్వానికి తెలియ జేయగలమని భారత ప్రతినిధివర్గం హామీ నిచ్చింది.

ఇండియాలో విదేశీ పెట్టుబడి దారులు ఎదుర్కొంటున్న చిక్కులు— రాయల్టీలపై అధిక పన్నులు, ముడిసరుకు, విడిభాగాల దిగుమతులపై ఆంక్షలు. వీటిని తొలగించాలని కూడా జపాన్ తొలగించాలని కూడా జపాన్ నాయకులు సూచించారు.

ఇవి తొలగిస్తే ఇండియాలో సంయుక్తంగా పరిశ్రమలను నెలకొల్పడానికి జపాన్ పారిశ్రామికులు ముందుకు రాగలరని అయన అన్నారు.

## "పిచ్చి నాకర ధోరణులను అరికట్టాలి"

### రాజకీయపక్షాలకు శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 21— దేశంలో నానాటికి పెరుగుతున్న విచ్ఛిన్నకరధోరణులను అరికట్టడానికి అన్ని రాజకీయ పక్షం నాయకుల సమావేశం జరగాలని లోక్‌సభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి నిన్న ఇక్కడ సూచించారు.

ఆంధ్రప్రదేశ్ రెజిస్ట్రేషన్ ఉద్యోగుల సంఘాల సమావేశంలో ప్రసంగిస్తూ, దేశ సమైక్యం పరిరక్షణ విషయంలో ఏ రాజకీయ పక్షంలో అభిప్రాయ భేదాలు లేవని అయన అన్నారు.

దేశ ఈశాన్య భాగంలో కొన్ని ప్రాంతాలు స్వతంత్ర దేశాలుగా రూపొందాలని కోరడం ప్రమాదభరితమని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఈ ప్రాంతంలో పెక్కు చిన్న రాష్ట్రాలు కలవని అయన అన్నారు. నాగ, మిజో సమస్యలుగలవని దేశ సమగ్రతను కాపాడడానికి జాగరూకతతో వుండాలని సంజీవ రెడ్డి చెప్పారు.

కేరళ సంజీ విచ్ఛిన్నకర శక్తులను గురించి కూడా అయన ప్రస్తావించారు.

ఈ సమస్యలన్నింటికీ సమైక్య లక్ష్యమనే పాదనతో పరిష్కరించాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

జనసంఘ్ సభ్యులు పార్టీలు మార్చడాన్ని గురించి ప్రస్తావిస్తూ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది మంచి సంప్రదాయం కాదని అయన అన్నారు.

కీన్యాలో పార్టీలు మార్చిన సభ్యుల సభ్యత్వం రద్దు అవుతుందని అయన అన్నారు. అయితే ఇటి కానూన్ని ఈ దేశంలో రూపొందించాలని తాను కోరడం లేదు కాని మంత్రి పదవుల కోసం పార్టీలు మార్చే ధోరణిని అట్టిగా అణచివేయాలని శ్రీ సంజీవ రెడ్డి అన్నారు.

## "ఉత్తమదేశభక్తుడు, గొప్ప పండితుడు"

### శ్రీ బూర్గుల కు షేక్ అబ్దుల్లా జోహార్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 21— శ్రీ బూర్గుల రామకృష్ణరావు మృతికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్, కేంద్ర మాజీ మంత్రి శ్రీ డి. సంజీవయ్య, మద్రాస్ గవర్నర్ శ్రీ అజ్జనీసింగ్, పంజాబ్ విద్యాధిపతి శ్రీ సింగ్, కాశ్మీరు మాజీ ప్రధాని శ్రీ షేక్ మహమూద్ అబ్దుల్లా సంతాప సందేశాలు పంపించారు.

శ్రీ షేక్ అబ్దుల్లా పంపిన తంతిలో ఇలా వుంది: "శ్రీ బూర్గుల రామకృష్ణారావు మరణవార్త విని నేను బాగా దుఃఖించాను. శ్రీ రామకృష్ణారావు మృతితో దేశం ఒక గొప్ప దేశభక్తుణ్ణి, గొప్ప పండితుణ్ణి స్వాతంత్ర్య సమరయోధుణ్ణి కోల్పోయింది. దాదరేశం నుంచి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగిన ఉద్యమంలో అయన ప్రముఖపాత్ర వహించారు. ప్రియతముడైన ఒక సహధర్మ మిత్రుణ్ణి మన పందరమూ కోల్పోయాము.

### శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నివాళులు

నిన్న రాత్రి ప్రసారమైన రేడియో సందేశంలో శాసనమండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య శ్రీ బూర్గుల రామకృష్ణారావుకు నివాళులర్పించారు.

"కీర్తిశేషులు శ్రీ బూర్గుల రామకృష్ణారావు ఆంధ్రప్రదేశ్ మేధావులలో ప్రముఖులు. అయన బహుభాషా కోవిదుడు. కవి. విమర్శకుడు. అయన రచనలు అధిక వ్యాప్తిని గాంచినవి.

"అయన రాజనీతి కుశలుడు, దేశభక్తుడు. తెలంగాణాలో రాజకీయ ఉద్యమం వ్యాప్తికి నిరంతరం పాటుపడినవారిలో ప్రథమ శ్రేణికి చెందినవారు. హైదరాబాదు సంస్థానం ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో అయనకు ప్రముఖ పాత్ర కలదు.

"తెలంగాణా ప్రాంతం ప్రత్యేక రక్షణగా వుండుటా లేక ఆంధ్ర రాష్ట్రములో కలియుటా అనే ఒక క్లిష్ట సమస్య ఏర్పడి ప్రజలను ఆందోళన చేసినప్పుడు ఆంధ్రప్రదేశ్ కావాలని పట్టుపట్టిన రాజకీయవేత్త శ్రీ రామకృష్ణారావు.

"1953లో ఏర్పడిన ఆంధ్రరాష్ట్రము తెలంగాణా రాష్ట్రమును కలిసి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడుట అందరి మహాభాగ్యము. ఈమహాభాగ్యమునకు దోహదం కలుగచేసినవారిలో శ్రీ బూర్గుల ప్రముఖులు నిత్యస్మరణీయులు."

### సంజీవరెడ్డి సంతాపం

లోకసభ స్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డి స్వర్గీయ బూర్గుల రామకృష్ణారావు నివసించిన హైదరాబాదుకు నిన్న వెళ్ళి అయన కుమారుడిని పరామర్శించి శ్రీ బూర్గుల మృతివల్ల తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

### శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు 21— ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి 21వ తేదీ సాయంత్రం ఢిల్లీ వెడతారు. సెప్టెంబర్ ఒక లక్ష తేదీన ఢిల్లీలో వుంటారు. రెండవ తేదీ తిరుగుప్రయాణానికి ఇక్కడకు తిరిగి వస్తారు.

# కొండవాగులో బస్సు కొట్టుకుపోగా 19 మంది దుర్మరణం — ఒరిస్సాలో దుర్ఘటన

కటక్, సెప్టెంబర్ 21—

గంజాం జిల్లాలో నిన్నరాత్రి కొండవాగు పొంగగా కొందరు ప్రయాణీకులతో కూడా ఒక బస్సు ఆ నీటి ప్రవాహంలో కొట్టుకొనిపోయిన సంఘటనలో కనీసం 19 మంది మరణించి వుంటారని ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నవి.

కాసినగర్-గన్నూరు పట్టణాల మధ్య నిన్న రాత్రి ఈ సంఘటన జరిగింది.

ఇంత వరకు 19 శవాలను వెలికి తీసినట్లు, ఆరుగురిని రక్షించినట్లు ఆ వార్తలు తెలుపుతున్నవి.

ఈ ప్రయాణీకుల బస్సు గన్నూరు నుంచి బరంపురం వెళ్ళేటప్పుడు కాల్వ ఒడ్డున ఆగిపోయినదని. అందువల్ల బస్సులోని కొందరు ప్రయాణీకులు క్రిందకు దిగి బస్సును నెట్టుతుండగా కొండవాగు ఆకస్మాత్తుగా పొంగి ఆ ప్రవాహంలో ఈ బస్సు ఒక వర్లాంగు దూరం కొట్టుకొని పోయింది.

బస్సు నుంచి క్రిందకు దిగిన ప్రయాణీకులందరూ ఏటి ప్రవాహంలో కొట్టుకొని పోయారు.

ఈ వార్త అందిన వెంటనే గంజాం పోలీసు సూపరింటెండెంట్ ప్రమాదం జరిగిన ప్రదేశానికి హుటాహుటిని బయలుదేరి వెళ్ళారు.

### ఒరిస్సా వరదబాధితులకు సహాయం

ఒరిస్సా మంత్రివర్గం ఉప సంఘం నిన్న ఇక్కడ సమావేశమై ఉత్తర ఒరిస్సాలో వరదలకు గురయిన ప్రజలకు గృహం నిర్మాణంకోసం సంపాదీ చేయడానికి నది లక్షం రూపాయలను మంజూరు చేసింది.

ఇంతకు ముందుగా ఆరు లక్షలరూపాయలను ఇచ్చి విముక్తం ప్రభుత్వ మంజూరు చేయడం జరిగింది.

వరదలవల్ల నష్టపడిన రైతులు తిరిగి రాని పంటలను పొగుచేయడానికి వ్యవసాయ ఋణాల కింద 18 లక్షల రూపాయలను కూడా మంత్రివర్గ ఉపసంఘం మంజూరు చేసింది.

వరదలకు గురయిన ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను చేపట్టడానికి మూడు లక్షల రూపాయలను కూడా ప్రభుత్వం మంజూరు చేసింది.

## హిందీకి వ్యతిరేకంగా ఆందోళన

### విద్యార్థులు విరమించాలని మంత్రి విజ్ఞప్తి

మద్రాసు, సెప్టెంబర్ 21— "హిందీ భాషాధిక్యతను తమ ప్రభుత్వం నమ్మితం లేదని ఈ సమస్యను విద్యార్థులు ప్రభుత్వానికి వదిలిపెట్టాలని మద్రాసు ఎథిక్స్ పర్యటక శాఖ మంత్రి శ్రీ ఎం. కరుణానిధి నిన్న వివరించారు.

హిందీ భాష విషయంలో విద్యార్థుల అభిప్రాయాలను రాష్ట్రప్రభుత్వం గౌరవించగలదని అయన అన్నారు. వచ్చేనెల నవంబరు తేదీ నుంచి హిందీ సినిమాలను ప్రదర్శించరాదని హిందీ వ్యతిరేక విద్యార్థి సంఘాలు మద్రాసులోని సినిమా హాల్స్ యజమానులకు ఇచ్చిన నోటీసు దృష్ట్యా మంత్రి ఈప్రకటన చేశారు.

## పశ్చిమ బెంగాల్ "ఒక అగ్నిపర్వతం"

### కాంగ్రెస్ ఎం. పి. అభివర్ణన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21— ఒక అగ్నిపర్వతంలాగా పశ్చిమ బెంగాల్ రాజకీయ రంగం కొట్టింపి పోతున్నదని, ఈ అగ్నిపర్వతం ఎప్పుడైనా బద్దలవగలదని పార్లమెంటులో కాంగ్రెసు సభ్యుడు శ్రీ ప్రేమ్ చంద్ వర్మ పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్ పరిస్థితి గురించి కొని ఇక్కడకు తిరిగివచ్చిన శ్రీ ప్రేమ్‌చంద్ వర్మ ఒక ప్రకటనలో చెప్పారు. పశ్చిమబెంగాల్‌లో గాంధీ, క్షుభిత పరిస్థితి నిన్నటి నిన్న పైపడిన ఆకస్మిక ప్రకటన కాదు. రక్షణ లేదని అన్నారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రస్తుతపరిస్థితులు సంఘ వ్యతిరేక శక్తులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించాయని అయన పేర్కొన్నారు.

## మంచూరియాలో కల్లోలం

### మూడు రాష్ట్రాలలో మావో సే-టుంగ్ అనుకూల,ప్రతికూలవర్గాలమధ్య ఘర్షణలు

మాస్కో, సెప్టెంబర్ 21—

మంచూరియాలోని ఈశాన్య చైనా ప్రాంతంలో మావో అనుకూల సైనికులు, మావో వ్యతిరేక కార్మికులు, రైతులకు జరుగుతున్న సంఘర్షణలవల్ల పారిశ్రామిక ఉత్పత్తి పూర్తిగా స్తంభించిపోయిందని సోవియెట్ వార్తా పత్రిక ఇజ్వెస్తియా ప్రకటించింది.

మావో అనుకూల, వ్యతిరేక వర్గాల మధ్య లాంగ్‌పింగ్, కిరిన్, హీలాంగ్‌కియాంగ్ రాష్ట్రాలలో తీవ్ర ఘర్షణలు జరుగుతున్నాయి. ఇవన్నీ సోవియెట్ సముద్ర ప్రాంతానికి చేరువగా వున్న ప్రదేశాలు ఇజ్వెస్తియా ఈ వార్తను ఏ ఆధారంగా ప్రకటించింది పేర్కొనలేదు.

నైరుతి చైనాలోని సిచ్వాన్‌లో ఏర్పడిన మావో అనుకూల సర్వకక్ష కమిటీ అధ్యక్షుడిపై అసమ్మతి కోల్పోయిందని ఆ రాష్ట్ర జనరల్ ఎలిమిది కోల్పోయిందని ఈ పత్రిక పీకింగ్‌లోని అధికార పత్రికల ఆధారంగా ఒక వార్తను ప్రచురించింది.

పీకింగ్, షాంఘైలలో వేలాది ప్రజల సమక్షంలో మావో వ్యతిరేకులు కాల్పులేరారని కూడా ఈ పత్రిక పేర్కొన్నది.

### మావో ప్రత్యర్థి వర్గాల బలం

వార్సా, సెప్టెంబర్ 21— మావో ప్రత్యర్థి వర్గం బలం దినదినం హెచ్చుతున్నదని చైనాలో అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి సాగుతున్న ఈ పోరాటంలో జయాపజయాలు వచ్చే వంతత్వరాంతం వరకు గాని తేలబోవని పీకింగ్‌లోని ఒక పోలిష్ పరిశీలకుడు అభిప్రాయపడుతున్నాడు.

చైనాలో సాంస్కృతిక విప్లవం పేరిట ఎదురౌతున్న మార్పులుగా ఈ అంతర్యుద్ధం కొనసాగుతున్నది.

చైనాలో మావో వ్యతిరేక, అనుకూల వర్గ కలహాలతోపాటు ఆర్థిక క్లిష్టపరిస్థితులు పెరుగుతున్నాయి, రాజకీయంగా అయోమయావస్థ నెలకొనుతున్నది.

### సాంస్కృతిక విప్లవ బాధితులు

లోక్యో సెప్టెంబర్ 21— చైనా కమ్యూనిస్టు పార్టీ అధినేత మావో సేటుంగ్ సాంస్కృతిక విప్లవం పేరుతో ఇప్పటివరకు చైనా కమ్యూనిస్టు పార్టీలోని నాయకులు, ప్రభుత్వ అధికారులు విద్యావేత్తలు, కార్మికులు, రైతులను తరుమడమో, కష్టపెడడమో, అవమానపరచడమో, అధికారం నుంచి దింపడమో చేశారని మాస్కో రేడియో గత బుధవారం ఆసాన్ భాషలో చేసిన ప్రసారంలో పేర్కొంటుంది.

చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీలో 180 మంది సభ్యులలో మూడింట రెండువంతుల మందిపై నేరాలు ఆరోపించబడినవి. చైనా పొలిట్ బ్యూరోలోని 31 మందిలో 23 మంది తొలగింపబడినారు.

సాంస్కృతిక విప్లవం పూర్తికావడానికి ఇంకా 18 మాసాలు పడుతుందని మావో ఎర్రీయులు ఇప్పుడు చెబుతున్నారట. ఈ పరిణామం మావో పతనాన్ని తెస్తుందని చైనా కమ్యూనిస్టు నాయకుడు మాస్కోలో ప్రకటించినట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

## ఢిల్లీలో దొంగనోట్ల ముఠా పట్టివేత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21— ఇండియాకు (దేశానికి చెందిన దొంగనోట్లను ముద్రించి రాజధాని మార్కెట్లలో చలామణి చేస్తున్నట్టు యంత్రపరికరాల కర్మాగారం జనరల్ మేనేజర్ శ్రీ వి. రామచంద్ర విన్న సాయంత్రం బొంబాయి మీదుగా ఫ్రాన్సు, బెల్జియం జర్మనీ దేశాల పర్యటనకు బయలుదేరి వెళ్ళారు.

శ్రీ రామచంద్ర అక్టోబర్ మాసంలో తిరిగి ఇండియా చేరుకుంటారు.

## "పిచ్చి నాకర ధోరణులను అరికట్టాలి"

### రాజకీయపక్షాలకు శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 21— దేశంలో నానాటికి పెరుగుతున్న విచ్ఛిన్నకరధోరణులను అరికట్టడానికి అన్ని రాజకీయ పక్షం నాయకుల సమావేశం జరగాలని లోక్‌సభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి నిన్న ఇక్కడ సూచించారు.

ఆంధ్రప్రదేశ్ రెజిస్ట్రేషన్ ఉద్యోగుల సంఘాల సమావేశంలో ప్రసంగిస్తూ, దేశ సమైక్యం పరిరక్షణ విషయంలో ఏ రాజకీయ పక్షంలో అభిప్రాయ భేదాలు లేవని అయన అన్నారు.

దేశ ఈశాన్య భాగంలో కొన్ని ప్రాంతాలు స్వతంత్ర దేశాలుగా రూపొందాలని కోరడం ప్రమాదభరితమని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఈ ప్రాంతంలో పెక్కు చిన్న రాష్ట్రాలు కలవని అయన అన్నారు. నాగ, మిజో సమస్యలుగలవని దేశ సమగ్రతను కాపాడడానికి జాగరూకతతో వుండాలని సంజీవ రెడ్డి చెప్పారు.

కేరళ సంజీ విచ్ఛిన్నకర శక్తులను గురించి కూడా అయన ప్రస్తావించారు.

ఈ సమస్యలన్నింటికీ సమైక్య లక్ష్యమనే పాదనతో పరిష్కరించాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

జనసంఘ్ సభ్యులు పార్టీలు మార్చడాన్ని గురించి ప్రస్తావిస్తూ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది మంచి సంప్రదాయం కాదని అయన అన్నారు.

కీన్యాలో పార్టీలు మార్చిన సభ్యుల సభ్యత్వం రద్దు అవుతుందని అయన అన్నారు. అయితే ఇటి కానూన్ని ఈ దేశంలో రూపొందించాలని తాను కోరడం లేదు కాని మంత్రి పదవుల కోసం పార్టీలు మార్చే ధోరణిని అట్టిగా అణచివేయాలని శ్రీ సంజీవ రెడ్డి అన్నారు.

## ఓపెన్ హెడ్ చానల్స్ క్రింద అయకట్టు

### మెట్టగా పరిగణించే విషయం పరిశీలిస్తామని మంత్రి హామీ

హైదరాబాద్, సెప్టెంబర్ 21— కాలువ విధించు విషయంలో ఓపెన్ హెడ్ చానల్స్ క్రింద గల అయకట్టును మెరక భూములుగా పరిగణించే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు హామీ ఇచ్చారు.

శాసనసభలో నిన్న అదనపు భూమి పన్ను విధి నల్గొండ క్లాజులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ రెవిన్యూ మంత్రి అయిదు క్లాజులనే ఈ రకాన్ని చేర్చడానికి అంగీకరించలేదు.

ఒక నిర్ణయం గైకొనడానికి ముందు అయకట్టు నీటి వనరుల్ని సవివర విషయాలను పరిశీలించాలని అయన చెప్పారు.

వాగులు, కుంటలు, వర్షపునీరు, నిద్దినలు, వాగునల కనం, బోనలిల, ఉప్పలపట్ట, బొండా దొరువు, టూకీ, కొలుమొదలైన వాటి కింద సాగుచేసే మాగాణిని ఈ క్లాజుకింద రెవిన్యూ శిస్తు విషయంలో మెట్టగానే పరిగణిస్తాయి.

అసెంబ్లీ నేడు నాలుగు, అయిదు క్లాజులను ఆమోదించి, అరవ క్లాజు చర్చను అసంపూర్తిగా అపవేసింది.

ఓపెన్ హెడ్ చానల్స్ విషయాన్ని పరిశీలించమని మంత్రి హామీ ఇవ్వడంతో ప్రతిపక్షీయులు నాల్గవ క్లాజుకు తమ సవరణలపై పట్టు పట్టలేదు.

15 వ క్లాజు క్రింద మాగాణిని మెట్టగా పరిగణించే హక్కు ప్రభుత్వానికి కలదని శ్రీ రాజు చెప్పారు.

భూమిశిస్తు సడింపుచేయని భూముల విషయంలో భూమిశిస్తు కడింపును గురించి తరవ క్లాజు వివరిస్తుంది.

ఆరవ క్లాజు ఏది రూపాయల శిస్తు మినహాయింపును గురించి వివరిస్తుంది.

ఈ క్లాజులపై చర్చలో శ్రీయుతులు కె. గోపాలరావు, వి. రత్నసభాపతి టి. వి. రాజన్, రాపాటి మహానందం, టి. నాగిరెడ్డి పాల్గొన్నారు.

## పత్రికా ప్రకటనలు

### రూ 20/-లకే వాచి

మేము కొత్తగా కనిపెట్టిన స్కీముద్వారా రు 147/-లు విలువగల రోమర్ పాప్యులర్ వాచి రు 20/- లకే పొందండి. ఈ రోజే ఆర్డరు చేయండి. **Romer Agencies (AJ—15) Box 1441, DELHI-6**

### ప్రకటన

నేను గత 3 (మూడు) సంవత్సరముల నుంచి ఏ కమ్యూనిస్టు పార్టీలోగాని ఏ ఇతర రాజకీయ పార్టీలోగాని ఎట్టి సంబంధములేదు. ఇందుమూలముగా తెలియపరచుచున్నాను ఇట్లు: వంగర లక్ష్మీనారాయణమూర్తి. కేంద్రీయవిచారణ

## టెండరు నోటీసు

### అనకాపల్లి మునిసిపాలిటీ

అనకాపల్లి మునిసిపాలిటీ, అనకాపల్లి కార్యదర్శిగారిచే ఎ. సి. ఎ. 1967 మాసి పెరుగనే ట్రాక్టరుకు అవసరమైనప్పుడు పార్టులు రిపేరు చేయుట మరియు రిపేరుకు 1967 సెప్టెంబరు 29వ తేది సా॥ 4 గంటల వరకు సీల్డు టెండర్లు తీసికొనబడును. అర్హులైనవారు సవి చేయు కాలములో ట్రాక్టరు పరీక్షించి వివరములు పొందవచ్చును

మహమ్మద్ క్వామరుద్దీనా,
15-9-1967. కార్యదర్శి.

## టెండరు నోటీసు

### చినకొండేపూడి పంచాయితీ

రాజమండ్రి తాలూకా చినకొండేపూడి పంచాయితీ యేరియాలో రచ్చిన రోడ్డు వేయుటకు రజిష్టరు కంట్రాక్టర్లు వద్దుండి 25-9-67 తేదీ సాయంత్రం 3 గంటలలోగా పంచాయితీ అధ్యక్షులవద్ద దాఖలు చేయవలయును. అదేరోజున టెండర్లు తెరువబడును వని వివరములు, టెనిషేట్లు వివరములు ఆఫీసు పని చేయు వేళలందు తెలుసుకొనవలెను.

(సం) వడ్లమూరు రామరాజు.
తి. 18-9-67. సర్పంచి.

## టెండరు నోటీసు

### విజయవాడ మునిసిపాలిటీ

ఈ క్రింది పనులకు నిర్ణీత పారములో సీల్డు టెండర్లు కార్యదర్శి మరియు ప్రత్యేకాధికారి 29—9—67 న గాని అంతకుముందు గాని సా॥ 3 గంటలకు బేరసెట్లుగా తీసికొనబడి కార్యదర్శి మరియు ప్రత్యేకాధికారిచే అదేరోజు సా॥ 4.30 గంటలకు మునిసిపల్ కార్యాలయంలో తెరువబడును. ఏ కారణము చూపకుండానే ఏలేదా అన్ని టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు కార్యదర్శికి అధికారమున్నది. ఏలే ఒక్క టెండరు పారంకు ఎదురుగా పదహారింపని పెల మునిసిపల్ క్రెడిటీలో వెచ్చించి 28—9—1967 సా॥ 3 గంటల వరకు పొందవచ్చును. మరియు మునిసిపల్ యింజనీరు కార్యాలయంలో ఏ పనిచేయు దినమునైనా ఆఫీసు వేళలో కాంట్రాక్టు డాక్యుమెంట్లు చూడవచ్చును.

| వ.నెం. | పని పేరు | ఎస్టిమేటు ఎమౌంటు | టెండరు డిపాజిట్టు | వర్కర్ టెండరు డిపాజిటు | టెండరు ఫారం వెల |
|---|---|---|---|---|---|
| | | రు. | రు. | రు. | రు. |
| 1 | కె.టి. రోడ్డుమీద హరిజన హాస్టలుకు ఎదురుగానున్న లంబాడీపేట రోడ్లకు పి.సి. రోడ్డు వేయుట (ఆర్.సి. యి2-192.1/67) | 24 000/- | 600/- | 600/- | 10/- |

మునిసిపల్ ఆఫీసు,
విజయవాడ,
తేది 14—9—67.

(సం) యం. వి. సుబ్బరామయ్య,
మునిసిపల్ ఇంజనీరు మరియు కార్యదర్శి (ఇన్‌చార్జి)


**J.V. ఛారిటీ రాఫుల్, కలకత్తా**

(పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అనుమతి పొందినది)

"డ్రా" తేదీ: 8—10—67 | పొడిగింపబడ్డ క్లోజింగు తేదీ: 4—10—67

PROPOSED PRIZES:
ఫస్టు ప్రయిజు రూ. 1,00,000/-
మరియు మరియు 550 ప్రయిజులు గలవు
టికెట్టు రూ. 1/- 12 టికెట్టు ఫారం రూ. 9/-
4 ఫారములు

# సభలు, ఊరేగింపులపై నిషేధం

## బందరు, గుడివాడలలో

("ఆంధ్రజ్యోతి" ప్రతిని ధి)

మచిలీపట్నం, సెప్టెంబరు 21 — జరగనున్న మునిసిపల్ ఎన్నికల దృష్ట్యా మచిలీపట్నం, గుడివాడ పట్టణాలలో ఊరేగింపులు, జాతరలు సభలను కమిషనర్ నిషేధిస్తూ జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఉత్తరువును జారీ చేశారు.

గుడివాడ పట్టణంలో 144 వ సెక్షన్ ను విధించారని కమిషనరు దృష్టికి రాకపోవడం "ఆంధ్రజ్యోతి" ప్రకటించిన పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ నెల 12వ తేదీ నుండి 26వ తేదీ వరకు 30వ సెక్షన్ కింద ఉత్తరువు అమలులో వుంటుంది.

పురపాలక సంఘం ఎన్నికల వాతావరణంలో మచిలీపట్నంలో ఏవిధ అభ్యర్థుల ప్రచారం ఉధృతమైనా చేయకుండా పరిస్థితి ప్రశాంతంగానే వున్నది. అటువంటి అవాంతర పరిస్థితినైనా ఎదుర్కొనడానికి తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మాజీ ఛైర్మన్ శ్రీ పన్నాల వేణుగోపాలరావు, (గూడూరు) ఆయన ప్రత్యర్థి శ్రీ జి. గున్నయ్యల్లపల్లి మధ్యనే ప్రధానమైన పోటీ జరుగుతున్నది.

# విజయవాడలో శ్రీ పి. రంగయ్యకు సన్మానం

## పొదుపు ఉద్యమ సందర్భంలో ప్రభుత్వ బహూకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 21 — పొదుపు సంవత్సరాలకు బాగా కృషి చేశారని పొదుపు ఉద్యమానికి ఉత్సాహంగా సేవ చేస్తున్న శ్రీ పి. రంగయ్యకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇక్కడ సన్మానం జరిగినది.

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సభలో జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. రావు రాష్ట్ర ప్రభుత్వం తరఫున "రెడ్డిగా బ్యాగ్"ను శ్రీ రంగయ్యకు బహూకరించారు.

సన్మాన సభకు పొదుపు ఉద్యమం సభలో సభకు అధ్యక్షులు శ్రీ ఎ. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ, ప్రజలలో పొదుపు ఉద్యమ ప్రచారానికి శ్రీ కృష్ణంగయ్య చేసిన సేవలను ప్రశంసించారు. ప్రతి సంవత్సరం మచిలీపట్నం అయిదు లక్షల పొదుపు మొత్తాలను వసూలు చేశారని అలాగే రాష్ట్ర ప్రభుత్వం [illegible] తెలిపారు.

శ్రీయుతులు అయ్యంకి వెంకటరమణయ్య, గోపాల రామచంద్రరావు మల్లెల శ్రీరామమూర్తి శ్రీమతులు చెన్నుపాటి విద్యాధరి, కొడ్వేరమ్మ ప్రసంగించారు.

శ్రీ రంగయ్య సమక్షం జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాలసాహిత్య రచనలో శిక్షణ

## శిబిరం నిర్వహణకు తెలుగు రచయితల సంఘం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

తెనాలి, సెప్టెంబరు 21 — తెలుగు బాలసాహిత్య రచనలో రచయితలకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించవలసినదని, ఇందుకు దక్షిణ భాషా పుస్తక సంస్థ సహకారాన్ని కోరవలసినదని 17 వ తేదీన స్థానిక బాపట్లలో శ్రీ వెలగా వెంకటప్పయ్య నివాసంలో శ్రీ ఎం. వసంతరావు అధ్యక్షతన జరిగిన తెలుగు బాలసాహిత్య రచయితల సంఘం సమావేశంలో నిర్ణయించారు.

సమావేశంలో ఈ సంఘం గత 15 సంవత్సరాలనుంచి చేస్తున్న కృషిని సమీక్షించి, భవిష్యత్తులో చేయవలసిన కార్యక్రమాలను పథకంగా నిర్ణయించారు. సంఘం పక్షాన శ్రీ పుట్టపర్తి రామకృష్ణకు రాష్ట్ర అవార్డు పారితోషికం సహకరించినందుకు అభినందిస్తూ తీర్మానించారు.

ఈ కింది వారిని సూచన కార్యవర్గానికి ఎన్నుకున్నారు: అధ్యక్షులు శ్రీ పుట్టపర్తి రామకృష్ణ, ఉపాధ్యక్షులు: శ్రీ దేవీ కామేశ్వరరావు, శ్రీ సి.హనా, కార్యదర్శి: శ్రీ వెలగా వెంకటప్పయ్య, సహాయ కార్యదర్శులు: శ్రీ తంగిళ్ళ వాణీకుమారి, శ్రీ అడ్డూరి పూర్ణచంద్రరావు కోశాధికారి: శ్రీ ఎం. చలపతిరావు.

సభ్యులు: శ్రీయుతులు వేజండ్ల సాంబశివరావు, అలపర్తి వెంకటసుబ్బారావు, పి. సుబ్బారావు, కె. అంజనీకుమార్, పి. వెంకటరత్నం, పి. శంకరి, మరి అయిదుగురు సభ్యులను కో ఆప్షన్ చేసుకోవడానికి తీర్మానించారు.

చిల్డ్రన్స్ బుక్ ట్రస్టు సూచించిన రీతిలో తెలుగులో ఏమేమి ఆకర్షణీయమైన వాఙ్మయ సూచిక, బాల వాఙ్మయం దర్శిని తయారు చేయడానికి, ఇందులు సాహిత్య అకాడెమీ, చిల్డ్రన్స్ బుక్ ట్రస్టు మొదలైనవి పంపిన సహకారాన్ని కోరడానికి వీరు నిర్ణయించారు.

---

ఆకాశ వాణి

శనివారం, సెప్టెంబర్ 23

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం. 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిముక్తావళి. 6.50 జనరంజకధారలు. 6.55 విరామసంగీతం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీతరూపం. 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.30 వాద్యబృందం. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 తరుణభారతి. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు. 2.00 స్థానిక ప్రకటనలు. 5.35 అధ్యాత్మ రామాయణం కీర్తనలు. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.15 వాద్యబృందం. 6.20 ప్రకటనలు. 6.30 సంగీతం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 హైదరాబాద్ వలె. 7.30 పుస్తకసమీక్ష. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 రేడియో నుంచి రేడియో. 10.30 వాతావరణ సూచన. జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

283 మీ (1060 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం. 6.40 విరామ సంగీతం. 6.45 సంగీతవాద్యం. 10.15 సంగీతపంజరి. 10.30 పదురిగీతం. 10.55 ఆంగ్లంలో వార్తలు. మ॥ 1.00 వాద్యగోష్ఠి. 1.45 చిత్రగీతం. సా॥ 5.30 కార్మికుల కార్యక్రమం. 6.00 విరామ సంగీతం. 6.15 చిత్రగీతం. 7.30 వృత్తనాయకాదులకు. 9.00 ఆంగ్లంలో వార్తలు. 12.00 జనగణమన. ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం. 6.40 విరామ సంగీతం 6.45 సంగీతవాద్యం. 10.15 సంగీతపంజరి. 10.30 పదురిగీతం. 10.55 ఆంగ్లంలో వార్తలు. మ॥ 1.00 వాద్యగోష్ఠి. 1.45 చిత్రగీతం. సా॥ 5.30 కార్మికుల కార్యక్రమం. 6.00 విరామ సంగీతం. 6.15 చిత్రగీతం. 7.30 వృత్తనాయకాదులకు. 9.00 ఆంగ్లంలో వార్తలు. 12.00 జనగణమన. ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

411.8 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 మాధ్యమిక కార్యక్రమం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీతరూపం. 7.45 సుప్రభాత సంగీతం. 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.30 విజయవాడ వలె. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 తరుణభారతి. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.40 చిత్రగీతం. 1.50 తెలుగులో వార్తలు. 2.00 చిత్రగీతం. 3.30 బాలానందం. సా॥ 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 విజయవాడ వలె. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.25 ముఖ్య ప్రకటనలు. 6.30 వ్యావసాయిక విషయాలు. 7.00 తెలుగులో వార్తలు. 7.15 తెలుగుపాట. 8.00 వరిపయత్నం. 8.30 రేడియో న్యూస్‌రీల్. 9.40 చిత్రగీతం. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమం. 11.00 ఆంగ్లంలో వార్తలు. 11.10 వాతావరణ సూచన. జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

283 మీ (1060 కిలోసై)

ఉ॥ 2.00 చిత్రగీతం. 2.20 సుమధుర సంగీతం. సా॥ 5.00 అంతర్జాతీయ పరిస్థితులు. 5.10 సంగీతం. 5.30 సుప్రభాత సంగీతం. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.10 విరామ సంగీతం. 6.30 స్థానిక ప్రకటనలు. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీతపంజరి. 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.30 రేడియో న్యూస్‌రీల్. 9.00 అఖిల భారత సంగీత కార్యక్రమం. 11.00 ఆంగ్లంలో వార్తలు. 11.10 వాతావరణ సూచన. జనగణమన. ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం. 6.40 విరామ సంగీతం. 6.45 సంగీతవాద్యం. 10.15 సంగీతపంజరి. 10.30 పదురిగీతం. 10.55 ఆంగ్లంలో వార్తలు. మ॥ 1.00 వాద్యగోష్ఠి. 1.45 చిత్రగీతం. సా॥ 5.30 కార్మికుల కార్యక్రమం. 6.00 విరామ సంగీతం. 6.15 చిత్రగీతం. 7.30 వృత్తనాయకాదులకు. 9.00 ఆంగ్లంలో వార్తలు. 12.00 జనగణమన. ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

411.8 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 మాధ్యమిక కార్యక్రమం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీతరూపం. 7.45 సుప్రభాత సంగీతం. 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.30 విజయవాడ వలె. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 తరుణభారతి. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.40 చిత్రగీతం. 1.50 తెలుగులో వార్తలు. 2.00 చిత్రగీతం. 3.30 బాలానందం. సా॥ 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 విజయవాడ వలె. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.25 ముఖ్య ప్రకటనలు. 6.30 వ్యావసాయిక విషయాలు. 7.00 తెలుగులో వార్తలు. 7.15 తెలుగుపాట. 8.00 వరిపయత్నం. 8.30 రేడియో న్యూస్‌రీల్. 9.40 చిత్రగీతం. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమం. 11.00 ఆంగ్లంలో వార్తలు. 11.10 వాతావరణ సూచన. జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ ఎగ్జిబిషన్ క్లబ్‌లో ఉగాదికి జరిగిన సన్మానానికి సమాధానమిస్తున్న లోకసభ స్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డి. వేదికపై మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కూడా చూడవచ్చు

# ఐదువందల మంది నాగార్జునసాగర్ పనివారలు

## వచ్చేనెల ఒకటవ తేదీనుంచి తొలగింపు

విజయవాడ, సెప్టెంబరు 21 — నాగార్జునసాగర్ ఆయకట్టు పార్టీ ఎన్నికలలో వచ్చేనెల ఒకటవ తేదీ నుంచి మరి అయిదు వందల మందిని తీసివేయడానికి ఉత్తర్వు పంపినట్లు నాగార్జునసాగర్ డామ్ చీఫ్ ఇంజనీరు శ్రీ ఎ. పి. రంగనాథస్వామి తెలియచేశారు.

అయిదు వందల మందిని ఒకటవ తేదీ నుంచి తీసివేయడానికి కింది అధికారుల నుంచి పేర్లు తెమికాను ఇన్‌స్పెక్టరు, కంట్రోల్ సర్కిల్ అధికారులకు పంపవలసినదిగా ఇత్తర్వులు పంపినట్లు అయన పత్రికలకు తెలిపారు.

వీరికి గ్రాట్యుటీ ఇవ్వమని ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వు రాలేదని, ప్రావిడెంటు ఫండును తిరిగి ఇవ్వవలసిన దిగా ప్రాంతీయ ప్రావిడెంటు ఫండు శాఖకు వ్రాశామని వారినుండి ఇంకా సమాధానం రాలేదని, ప్రావిడెంటు ఫండ్ వున్నవారికి కూడా గ్రాట్యుటీ వలెన ఎక్కువ లాభం కలుగుతుందని వారికి ప్రావిడెంటు ఫండ్‌కు బదులు గ్రాట్యుటీనే ఇవ్వగలమని శ్రీ రంగనాథస్వామి చెప్పారు.

గత ఆగస్టువరకూ ప్రొవిన్షియల్ డిస్పాచ్ మెంటు నుంచి కొంతమందిని తీసివేయడం, కొంతమందిని అదేవిధంగా జరిగినదని వర్కు చార్జ్‌వారికి ఎవరి అయినా వెంటనే తీసివేయ ప్రొవిన్షియల్ డిస్పాచ్‌మెంటువారికి తీసివేయడానికి వీలులేదని, కార్మికులు చేసిన పనికి లెక్కలు తయారుచేయడానికి వారిని తీసివేసిన తరువాత కూడా కొద్దిరోజులవరకు ప్రొవిన్షియల్ డిస్పాచ్‌మెంటు వారికి పని వుంటుందని వారిని వెంటనే తీసివేయడానికి వీలులేదని అయిన తెలియజేశారు.

ఇక్కడ తీసివేస్తున్న కార్మికులకు ఒకనెల జీతం ఇస్తున్నామని, పీస్‌వర్కు ప్రకారంగానే పైకేడరు నుంచి జాగీరయిన్నను మాత్రమే తొలగించడం జరుగుతున్నదని చీఫ్ ఇంజనీరు వెల్లడించారు.

# రేటు పెయుర్ల సంఘం

## పెంకటగిరిలో స్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వెంకటగిరి టౌన్, సెప్టెంబరు 21 — వెంకటగిరి పంచాయితీ బోర్డువారు ఈ సంవత్సరం అదనంగా సుమారు 30 వేల రూపాయల మేరకు ఇంటి పన్నులను హెచ్చించిన కారణాన చదరీత్యా ఈ అధిక పన్నుల భారాన్ని తగ్గించడానికి పురజనులు 17వ తేదీన శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సమావేశమై వెంకటగిరి రేటు పెయుర్ల అసోసియేషన్‌ను స్థాపించి, ఈ కింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ అవధానం శంకరశాస్త్రి, ఉపాధ్యక్షులు. శ్రీ ముంజులూరు చెంచయ్య శెట్టి, కార్యదర్శి శ్రీ వీరం రామదాసు, ఉప కార్యదర్శి: శ్రీ రామారావు వెంకట సుబ్బయ్య, కోశాధికారి శ్రీ గంధి సుబ్బన్న శెట్టి, సభ్యులు: శ్రీయుతులు పి. సత్యనారాయణ శెట్టి, ఆర్. సుబ్బులు నాయుడు, కొల్లేటి సుబ్బయ్య నాయుడు, బలుమూరు రామగోపాలి నాయుడు, భద్రి శివరామయ్య, కాళహస్తి శేషయ్య.

# కళ్యాణుల సంగీత, నాటక కళాశాల

## స్థాపనకు ప్రయత్నాలు

కరూరు, సెప్టెంబరు 21 — పట్టణంలో సంగీతం, నాటక కళాశాలను స్థాపించడానికి పురప్రముఖులు తీవ్ర ప్రయత్నాలు సల్పుతున్నట్లు మొన్న ఇక్కడ జరిగిన సభలో టౌన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పాలాది రామయ్య పెల్లడించారు.

జిల్లా కలెక్టరు శ్రీ వి. కె రావు స్థానిక ప్రభుత్వ అసిస్టెంటు అసోసియేషన్‌ను ప్రారంభించారు. సమావేశానికి జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎం లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్తు సమావేశం హాలులో ఈ సభ జరిగినది.

సభలో శ్రీయుతులు కె. సత్యరంగరావు, పి. జి. సత్యనారాయణ కూడా మాట్లాడారు. పిదప నృత్య ప్రదర్శనలు. శ్రీనివాస అల్కెస్ట్రా సంఘంవారి పాట కచేరి. చివరిన తెలుగు నాంపల్లి పాటకచ ప్రదర్శించారు.

ఈ కింది వారిని సూచన కార్యవర్గ సభ్యులుగా నియమించారు: అధ్యక్షులు: శ్రీ పాలాది రామయ్య, ప్రధాన కార్యదర్శి: శ్రీ కె. రామాంజనేయులు, సహాయ కార్యదర్శి: శ్రీ [illegible], కృష్ణ, కోశాధికారి: శ్రీ కె. రాంజి శ్రీమతి కె. నారాయణమ్మ, ఇతరులు కోశాధికారి, ఇతరులు చేత కనుమూడాయి.

## మార్కాపురం ఉపాధ్యాయులకు

### అధికారుల హెచ్చరిక

కర్నూలు, సెప్టెంబరు 21 — కర్నూలు జిల్లా మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్తు హైస్కూలులో పని చేసే కొందరు ఉపాధ్యాయులు ప్రైవేటు పెత్తనాన్ని పరిషత్తు పాఠశాలపట్ల బహిరంగంగా ఒక ట్యూటోరియల్ కాలేజీలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నట్లు పరిషత్తు అధికారులకు తెలిసిన వెంటనే ఆ కళాశాలలో పనిచేసేవారిని హెచ్చరించినట్లు తెలిసినది.

ఒకవేళ ట్యూటోరియల్ కళాశాలలో పని చేయదలచినట్లయితే పరిషత్తు ఉద్యోగానికి రాజీనామా ఇవ్వాలని కూడా పరిషత్తు అధికారులు ఆదేశించినట్లు తెలుస్తున్నది.

# పర్తకులలో పరస్పర సహకారావగాహన

## ఏలూరుల శ్రీ మద్ది సుదర్శనం హితవు

ఏలూరు, సెప్టెంబరు 21 — స్థానిక ఏలూరు కోకా యూనిట్ మర్చంట్స్ అసోసియేషన్ ఏర్పరచిన వార్షికోత్సవం మొన్న ఇక్కడ వార్షికోత్సవం శ్రీ మద్ది సుదర్శనం అధ్యక్షతన జరిగినది. విజయవాడ ప్రముఖ వ్యాపారి శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు పతాకం ప్రారంభించగా సంఘం వ్యవస్థాపకులు శ్రీ రిటైర్డ్ పోస్టుమాస్టర్ శ్రీ మాజేటి రామచంద్రరావు దీపమును కొనియాడారు.

వర్తకులందరు పరస్పర సహకారంతో తమ హక్కులను గురించి పోరాడవలెనని శ్రీ మద్ది సుదర్శనం కోరారు.

సంఘం వార్షిక నివేదికను శ్రీ పలాటి లక్ష్మీనరసింహారావు సమర్పించారు.

కార్యనిర్వాహక సభ్యులు శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు (ఏలూరు) పర్తకులు వారికి గల ఇబ్బందులను, కష్టాలను కార్యనిర్వాహక సభ్యుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తెచ్చుకొని నివృత్తి తెలుసుకోవలసినదిగా సలహా ఇచ్చారు.

శ్రీ మాజేటి రామాబాబురావు [illegible] ఉపాధ్యక్షులు కూరి లక్ష్మీకాంతమ్మ ప్రభృతులు కూడా సభలో ప్రసంగించారు. కోశాధికారి శ్రీ పచ్చిపులుసు పద్మనారాయణ సభికులను ఆహ్వానించారు.

# వేదశాస్త్రి పెత్తలకు సన్మానం

## అమలాపురంలో

అమలాపురం, సెప్టెంబరు 21 — కస్తూరి రామచంద్రమూర్తి స్థానికుడైన శ్రీ కొనసీమ వేదశాస్త్ర సన్మాన సభ అమలాపురం వారి కనకదుర్గ 15వ తేదీన ఇక్కడ జరిగింది. ఈ పదమూడు రాష్ట్రాలలో వివిధ ప్రాంతాల నుంచి వందలాదిగా వేద పండితులు, పండితులు పాల్గొన్నారు. వారిని నగరం పురవీధులలో ఊరేగించారు. సభకు అధ్యక్షులు రామచంద్రరావు, కె. దినవంతరావు పాల్గొనగా సూతన వస్త్రాలను సమర్పించారు. శ్రీ జయంతి సూర్యనారాయణశాస్త్రి ఈ వందనార్పణలో శ్లోకాలను పఠించారు.

వేదాల ప్రాముఖ్యాన్ని, దాని ప్రవర్తనాన్ని గురించి అధ్యక్షులు వివరించారు. కమిటీ తరపున శ్రీ కస్తూరి రామచంద్రమూర్తి, శ్రీ గణపతికి కంకణాన్ని బహూకరించారు. శ్రీ ఎం. బ్రహ్మయ్య కూడా తగిన విధంగా సన్మానించారు.

వేద సంస్కృతి అభివృద్ధి పరచే నిమిత్తం ఈ పదమ్ము ప్రభుత్వానికి రెండు మాసములు చేసింది.

రాష్ట్రంలో ముఖ్యమయిన దేవాలయాలలో వేద పండితులను నియమించాలి, వేద పరిశోధక కేంద్రాన్ని తగిన స్థలంలో ప్రారంభించి, పదపాలి, ఈ సందర్భంలో శ్రీయుతులు ఎ. సత్యనారాయణ శాస్త్రి, ఇ. వి. సుబ్బారావులు ప్రసంగించారు. శ్రీ ఆర్. సీతారామయ్య వందన సమర్పణ చేశారు.

# బందరులో ఎయిలటుక్ హోటలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, సెప్టెంబరు 20 — కృష్ణా జిల్లా బోర్డు కొన్నటి అధ్యక్షుడు ఇక్కడ హోటలు పెరేడ్ (గాంధీజీ) 16వ తేదీ సాయంత్రం ఎయిలటుక్ హోటలు నిర్వహణం జరగనుంది. జిల్లా హోటలు సూపరింటెండెంటు శ్రీ టి. పున్నయ్య ఈ హోటలుకు ప్రారంభోత్సవం చేశారు.

ఇంతకుముందు జిల్లాలో ఇటువంటి హోటలు ఏర్పాటు చేయడంద్వారా ఈ సంస్థలు కార్యకలాపాలను విస్తరించాలని ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించిన బిలాకలక్టర్ శ్రీ జి. పి. జి. ఆర్. పి. తెలిపారు. ఒకటవ తేదీ నుంచి ఇక్కడ చిత్రపాలెం నుంచి గురించిన సినిమాను ఫస్టు సినియర్ కోచ్ శ్రీ వి. సూర్యనారాయణ సమర్పించారు. శ్రీమతి కాథరిన్ జయరావు, పి. శాస్త్రి సర్వీసు బహూమతులను పంచారు. శ్రీ ఎం. సత్యనారాయణ వందనసమర్పణ చేశారు.

# అదనపు భూమిరసు బిలుసు

## హనుమాన్‌జంక్షన్‌లో వ్యతిరేకత

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 20 — ఇటీవల ఇక్కడ అదనపు భూమిపన్ను బిలుసు వ్యతిరేకంగా అఖిలపక్ష సమితికి చెందిన వారు ఎనిమిదిమంది మంది ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రదర్శనను శ్రీయుతులు ఎం. లక్ష్మీనారాయణ, కొత్త కృష్ణారెడ్డి, ఎస్. రాజమొగిలి, వి. రాజనీతి తదితరులు వాయుకత్వం వహించారు. ప్రదర్శనలు ఊరేగింపుగా వెళ్ళి తాసీల్దారుకు మెమొరాండం సమర్పించారు. మెమొరాండం పింఛనూరాజా అధ్యక్షతన జరిగినది.

# జనవాక్యం

## నెల్లూరు జిల్లాలో అనావృష్టి

నెల్లూరుజిల్లాలో గతరెండు సంవత్సరాలుగా వర్షాలు లేకపోవడం వల్ల నదులలో నీరు లేకపోవడం కొనసాగిరి రిజర్వాయిర్లలో కూడా నీరు లేదు. దీని వల్ల ఈ సంవత్సరం రైతాంగానికి తీవ్రనష్టం కలిగినది.

పెన్నానదీ పరీవాహక ప్రాంతంలో రెండులక్షల 30వేలకు పైగా మాగాణిభూములున్నవి. ఈ భూములలో 80 వేల ఎకరాలకు పైగా ఇంతవరకు నీరు కాసేలేదు నారు, పైర్లు పాలాలోపల్లో మాడిపోతున్నాయి. రైతులు అప్పులు పెట్టినాలు నష్టపోయి ఎకరాకు రు. 150లకుపైగా అప్పు చేశారు. నాగేసిన రెండు లక్షల 20వేల ఎకరాలకు వ్యవసాయ అప్పు కిందనే మూడుకోట్ల 32 లక్షలపైగా అప్పు పెట్టారు.

సాగయిన భూమిలో 40 వేల ఎకరాలలో కీసర్లు వేశారు. కీసర్లు కూడా పిరాబాట్టవెన్నాక పచ్చబడుతున్నాయి. ఈ పరిస్థితి కలిగినది.

అయితే, కరెంటు ఇబ్బందులు మోటార్లతోనుపారడం 30వేల ఎకరాలకు నీటి సరఫరా చేసుకోవడం సాధ్యపడుతుంది. అయితే అరెంటు సర్దీసు పెరిగినందున రైతులు ఆర్థికంగా బాధపడుతున్నారు.

ఇలాంటి పరిస్థితి ఎంత ఏడు సంవత్సరాలుగా పెన్నాడెల్టాలోముంజరిందే పేర్కొడలేదు. రైతాంగం ఈ పరిస్థితితో దిగులుపడి కృంగిపోతున్నారు.

పండిరోయిన పొట్టుపరిశీలించి రైతులకు ఉచితంగా విత్తనాలు ఇవ్వాలి. ప్రభుత్వానికి కట్టవలసిన అప్పులు వచ్చే జనవరివరకు ఆపుచేయాలి. నష్టపడిన రైతులకు తిరిగి వ్యవసాయాభివృద్ధికు ప్రభుత్వంవారు అప్పులివ్వాలి, కరెంటుబిల్లు తగ్గించాలి.

ఏలూరు దశరథ మయ్య,
సహాయ కార్యదర్శి,
నెల్లూరుజిల్లా రైతుసంఘం.

## ఆస్థాన కవి పదవి

రాష్ట్ర ప్రభుత్వం ఆస్థాన కవి శ్రీ కాళ కృష్ణమూర్తులుగారు కీర్తిశేషులైన పిదప ఇంతవరకు ఆ పదవిని పురస్కరించి వీయ మిస్తలేదు. కారణం తెలియదు. మనం మద్రాసు రాష్ట్రంలో వుండిగా ఈ ఆస్థాన కవి పదవిని సృష్టించడం జరిగినది. తరువాత ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పరచుకున్నాము. ఆంధ్రరాష్ట్రం కోరకు "రాష్ట్రగానం" చేసిన కవి శ్రీ తుమ్మల సీతారామమూర్తిగారు వీరు గాంధీగారి అత్యుత్కర్షను కూడా పద్యరూపంలో ఆంధ్రీకరించారు. సర్వోదయ గానం చేశారు. వీరిని గాంధేయ కవి అని కూడా అంటారు. మనకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినా శ్రీ తుమ్మల సీతారామమూర్తిగారిని ఉచితరీతిన గౌరవించలేక పోయింది ఎక్కువం. ఇప్పుడైన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంవారు వీరిని ఆస్థాన కవిగా నియమించి తమ కనీస కర్తవ్యాన్ని నెరవేర్చవలసిందిగా కోరుతున్నాను.

జి. వెంకటసుబ్బయ్య,
పామర్రు, కృష్ణాజిల్లా.

## విజయవాడ కమ్మ విద్యార్థి వసతి గృహం నిర్వహణ తీరు

విజయవాడలో కమ్మ విద్యార్థి వసతి విజయవాడ పి. డబ్ల్యు. డి. బంగాళా.

## చేనేత పరిశ్రమలో రిబేటు

### ఆవశ్యకత

గత ఒకటన్నర సంవత్సరాలుగా చేనేత పరిశ్రమలో లీనమైన మాంద్యం ఏర్పడి, ప్రభుత్వాదరణలేక కుటీర పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న అనేక లక్షల చేనేత పారిశ్రామికులు దారిపడుతున్నారు.

మొన్నటివరకు రిబేటువల్ల ముఖ్యంగా పండుగల సందర్భంగా ఇస్తున్న ప్రత్యేక రిబేటువలన ఎంతగానో పేర్కొని నిల్వవుండున్న చేనేత వస్త్రాలు పూర్తిగా విడుదలవుతూ వుండేవి అని రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న రిబేటు మనరాష్ట్రప్రభుత్వం ఉత్తీర్ణమైంది.

ప్రస్తుతం విపరీతంగా నిల్వవున్న చేనేత వస్త్రాల విడుదలకు కనీసం దసరా, దీపావళి, సంక్రాంతి పండుగల సందర్భంగా నయినా పైపలు రిబేటునయినా మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

రామనాథం జగన్మోహనరావు,
మేనేజరు, చేనేత సహకార సంఘం,
భట్టిప్రోలు గుంటూరుజిల్లా.

## సైన్యంలో అభ్యర్థుల రిక్రూట్ మెంటు

గుంటూరు, సెప్టెంబరు 21 — సైన్యం, నావికా దళాలలో వీరికి అభ్యర్థుల రిక్రూట్ మెంటు అక్టోబర్ నెలలో అయా తేదీలలో ఈ క్రింద ప్రాంతాలలో జరుగుతాయి: 28వ తేదీన పాలకొల్లు మునిసిపల్ ప్రాథమికోన్నత పాఠశాల. 24 న గుడివాడ పి. డబ్ల్యు. డి. బంగాళా. 25న మచిలీపట్నం పి. డబ్ల్యు. డి. బంగాళా. 26, 27 న తేదీలలో విజయవాడ పి. డబ్ల్యు. డి. బంగాళా.


సినీమా తార పద్మిని చెప్పుచున్నది.

'నా సౌందర్య పోషణకు, నాందీ-లక్స్'




మీ సౌందర్యం కూడా ముఖ్యమే... దానికి వాడదగినది అదే: అద్వితీయమైన, సౌమ్యమగు లక్స్ టాయిలెట్ సబ్బు. పద్మిని చెప్పుచున్నది: "4 రంగులలోను తెలుపులోను గంధపు లక్స్ ఒక్కటే. మరి మనోల్లాసకరమైన పరిమళం కూడాను"

లక్స్ టాయిలెట్ సబ్బు
సినీమా తారలకు
సౌందర్యమునిచ్చే సబ్బు

లింటాస్-LTS.220-140 TA.

హిందూస్థాన్ లీవర్ ఉత్పత్తి

## ఆంధ్రప్రదేశ్ మంత్రి శ్రీ నారాయణరెడ్డి పారిస్ రాక

పారిస్, సెప్టెంబరు 21— ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి అయే పొగాకుకు విస్తృతమైన మార్కెట్ సౌకర్యాలను పరిశీలించే నిమిత్తం రాష్ట్ర వాణిజ్య మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి తమ యూరప్ దేశాల పర్యటన సందర్భంలో ఇక్కడకు వచ్చారు.

ఆంధ్రలో పండ్లను డబ్బాలలో నిలువ చేసే పరిశ్రమను స్థాపించడానికి యూరప్ దేశాల సహకారాన్ని సంపాదించే అవకాశాలను కూడా చూస్తారు.

ఇంతకు ముందే చెకోస్లొవాకియా బ్రిటన్‌లలో పర్యటించిన ఆంధ్ర మంత్రి శనివారం జర్మనీ వెడతారు.

## హిందీ నేర్చుకున్న కేంద్ర ఉద్యోగులు

### రెండు లక్ష లంటారని అంచనా

రత్నం, సెప్టెంబర్ 21 — కడచిన పది సంవత్సరాలలో దాదాపు రెండు లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు హిందీ నేర్చుకున్నారని న్యూఢిల్లీ సెంట్రల్ సెక్రటేరియట్ హిందీ పరిషత్ కార్యదర్శి తెలిపారు. ఈ పదివత్సరాల వ్యవధిలో రెండువందల ఏడు కాలాలు ఉన్నాయి. అని హిందీని ప్రభుత్వం ఉద్యోగులలో ప్రచారం చేస్తున్నాయి.

కలకత్తారోమ, పరిసర ప్రాంతాలలోని శాంతిపురంలో పునర్నిర్మాణమవుతున్న పరిశ్రమలను ఇతర ప్రాంతాలకు తరలించే సమస్యను పరిశీలించడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఒక సలహా సంఘాన్ని నిర్మించినట్టు కలకత్తా వార్త.



మురాద్‌నగర్‌లో "ఉర్సు షరీఫ్" సందర్భంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ

## పాట్నాలో కుండపోత

### పెక్కు యిళ్ల నేలమట్టం; పదిమంది సజీవసమాధి

### గయలో రోడ్లపై రొమ్ములలోతున నీరు

పాట్నా, సెప్టెంబర్ 21 — బీహారు రాష్ట్రంలో ఇంతకు ముందెన్నడూ లేనివిధంగా వర్షాలు కురుస్తున్న కారణంగా పాట్నా, గయ పట్టణాలలో పెక్కు ప్రాంతాలు ముంపుకు లోనయ్యాయి. వేలాది ప్రజలు నిర్వాసితులయ్యారు.

వర్షాలవల్ల పాట్నాలో ఒక ఇల్లు కూలగా ఒక వ్యక్తి మరణించాడు. గయ పట్టణంలో ఇల్లు కూలగా పదిమంది ఆ శిథిలాలక్రింద సజీవంగా సమాధి చెందారు.

గయ పట్టణంలో భారీ వర్షాలవల్ల పెక్కు ఇళ్ళు శిథిలమయ్యాయి. అనేకమంది గయ జిల్లాకు గాయపడినవారిని ఆసుపత్రిలో చేర్పడం జరిగింది.

పాట్నాలో ధారాపాతంగా వర్షాలు కురుస్తుండటంవల్ల పల్లపు ప్రాంతాలలోని వారిని భారీచేయించి, మరకీత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

పాట్నా నగరంలో ప్రజలు ఎక్కువగా నివసించే ప్రాంతాలన్నీ వీటితో నిండిపోయాయి గయ పట్టణంకూడా నీళ్ళలో తేలియాడుతున్నది. నిన్న ఉదయం ఎనిమిది నుంచి తొమ్మిది గంటల మధ్య కాలంలో 18 సెంటీమీటర్ల వర్షం పడింది.

పాట్నా, గయ పట్టణాలలో భారీ వర్షాల వల్ల కూలిపోయిన ఇళ్ళను తొలగించడానికి అగ్నిమాపకదళం సహాయాన్ని కోరారు.

గయ పట్టణంలో రోడ్లపై రొమ్ములోతున నీరు ప్రవహిస్తున్నది. ఆ ప్రాంతాలలోని ప్రజలను భారీచేయించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

కుంభవృష్టితోపాటు పెనుగాలి కూడా వీస్తున్నందున గయ పట్టణంలోని పెక్కు వృక్షాలు నేలకూలాయి పలితంగా గయలో టెలి కమ్యూనికేషన్ సౌకర్యాలకు, విద్యుత్

## యువజన కాంగ్రెసు కార్యకలాపాలలో పి. సి. సి. జోక్యం

### కన్వీనర్ శ్రీ గోవర్ధనరెడ్డి ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 21—ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు యువజన కాంగ్రెసులో ప్రమాదకరమైన రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు కన్వీనర్ శ్రీ పి. గోవర్ధనరెడ్డి (ఎం ఎల్. ఎ) విస్తృత ప్రకటనలో ఆరోపించారు.

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజు ప్రదేశ్ యువజన కాంగ్రెసు అధ్యక్షుడుగా నియమించబడినప్పటి నుండి, పి. సి. సి. అధ్యక్షుడు, ఆ పదవిని ఆపేక్షిస్తూ, యువజన కాంగ్రెసు కార్యకలాపాలలో తలదూర్చుతూ వారి దైనందిన వ్యవహారాలను తానే నిర్వహిస్తున్నాడని శ్రీ రెడ్డి ఆరోపించారు.

మాజీ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి యువజన కాంగ్రెసు ఉద్యమం అభివృద్ధికి చేసిన సేవలను ప్రస్తుతిస్తూ, శ్రీ గోవర్ధనరెడ్డి, కొందరు నాయకులు ప్రమాదకరమైన రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు.

కాంగ్రెసు పార్టీ ముఖ్యమైన నిర్ణయం చేయవలసి వున్న ప్రస్తుత సమయంలో, యువజన కాంగ్రెసు ఉద్యమం స్వతంత్రాభివృద్ధికి అన్నివిధాల సహకారం, ప్రోత్సాహం ఇవ్వాలని అయన అన్నారు.

ఈ దురదృష్టకరమైన పరిస్థితులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళినప్పటికి అయన కూడా ఎలాంటి ధర్మ గైకొనలేదని శ్రీ గోవర్ధనరెడ్డి ఆక్షేపించారు.

యువజన కాంగ్రెసులో సభ్యులను చేర్చించే విషయాన్ని ప్రస్తావించి, పంచాయితీ నిబంధనలకు లుద్ధమైనప్పటికి, పి. సి. సి. అధ్యక్షుడు సభ్యత్వాలు పుస్తకాలను డి. సి. సి. అధ్యక్షులకు, కార్యదర్శులకు పంపిణీ చేశారని అన్నారు.

రాష్ట్ర కాంగ్రెసు పెద్దలే సభ్యులను సక్రమంగా చేర్చించే విషయంలో కృతకృత్యులు కాలేకపోగా, కాంగ్రెసు సభ్యులలో నూటికి 90 మంది దొంగ సభ్యులని అంటూ వుండగా, ఈ నాయకులు చేర్చించే యువజన కాంగ్రెసు సభ్యత్వం విశ్వాసితో వుంటుందని ఎలా చెప్పగలమని శ్రీ రెడ్డి ప్రశ్నించారు.

యువజన కాంగ్రెసుకు ప్రత్యేకవిధమైన కార్యక్రమం, స్వతంత్రం కలవని వక్కాణిస్తూ, అయన 1968 మే నాటికి తాను సంస్థ ఎన్నికలను నిర్వహింతగలనని యువజన కాంగ్రెసు సభ్యులకు హామీనిచ్చారు.

## ప్రభుత్వంపై శ్రీ ఎ. ఎ. రమణారావు వేసిన రిట్ పిటిషన్

### హైకోర్టు జడ్జి శ్రీ కృష్ణారావుచే త్రోసివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 21—మద్యం లోకు వ్యాపారులకు ఇచ్చిన లైసెన్సుల విషయంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ప్రభుత్వంపై శ్రీ ఎ. ఎ. రమణారావు వేసిన రిట్ పిటిషన్‌ను ఇటీవల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి శ్రీ ఎమ్. కృష్ణారావు త్రోసివేశారు.

శ్రీ కృష్ణారావు తీర్పునిస్తూ, అవకతవకలు జరిగాయని చేసిన నిరోపణలు నిర్దుష్టంగా లేవని, వాటిని రుజువు చేయడానికి తగినన్ని ఆధారాలు సాక్ష్యం ఉపన్యించలేదని పేర్కొన్నారు. శ్రీ ఎ.ఎ. రెడ్డి మద్యం వ్యాపారంలో ముఖ్యమంత్రికి అసక్తివున్నదని చూపెట్టడానికి ఒక్క ఆధారమూ, సాక్ష్యమూ లేదని అన్నారు. శ్రీ ఎ.ఎ. రెడ్డికి లైసెన్సు జారీచేసినది ముఖ్యమంత్రి అనికాని, లేదా శ్రీ ఎ. ఎ. రెడ్డికి లైసెన్సు జారీ చేయమని ముఖ్యమంత్రి చెప్పారని కాని చూపెట్టడానికి ఎటి ఆధారాలులేవని జడ్జి తీర్పులో పేర్కొన్నారు.

ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్, పిటిషనర్ తరపున శ్రీ ఎ. ఎ. చౌదరి వాదించారు.

మహాత్మా గాంధి 98వ జయంతిని "అహింసా కోత్సవ దినోత్సవం"గా జరుపాలని మద్రాసు విద్యాపంత్రి విజ్ఞప్తి చేసినట్టు మద్రాసు వార్త.

భూకంపం [illegible] తరువాత [illegible] జరిగింది.

పాట్నాలో వందలాది [illegible] తీవ్ర వర్షాల కారణంగా ఏమి చేయడానికి లేదు పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో [illegible] వృక్షాలు సమూలంగా నిలిచిపోయింది.

కుండపోతగా కురుస్తున్న వర్షాలవల్ల భద్రాచలానికి వరదవచ్చి, ఆ పరిసరాలలో ఇద్దరు వ్యక్తులు కొట్టుకొనిపోయారు.

### బీహారులో వరదల నివారణకు చర్యలు

గంగానది నీటిమట్టం పెరుగుదలను గురించి ముందుగా హెచ్చరిక చేయడానికి వీలుగా పాట్నా వద్ద త్వరలో ఒక సంస్థను ఏర్పాటుచేయబడుతుందని కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు నిన్నటి తేదీన వారికి తెలిపారు.

గంగానది వరదల గురించి, వాటి నివారణకు గైకొనవలసిన చర్యల గురించి బీహార్ ఇరిగేషన్ మంత్రి శ్రీ వంశీధర్ సింగ్‌తో డాక్టర్ కె.ఎల్. రావు చర్చలు జరిపారు.

## సమైక్యతకు సాగింపుకు కేరళ ఇంజనీర్ల నిర్ణయం

### ప్రభుత్వం సూచనకు తిరస్కృతి

తిరువనంతపురం, సెప్టెంబర్ 21— నేటి నుంచి మూడు రోజులలోగా పనిలో చేరే పక్షంలో సస్పెన్షన్‌కు వున్నవారితో సహా ఇంజనీరింగ్ సిబ్బందిని అందరిని పనిలో చేరడానికి అనుమతిస్తామని కేరళ ప్రభుత్వం చేసిన సూచనను ఇంజనీరింగ్ సంఘాల సంయుక్త కార్యాచరణ సంఘం తిరస్కరించింది.

ఆగస్టు 11 వ తేదీన ప్రారంభించిన తమ సమ్మెను కొనసాగించడానికే విడు నిర్ణయించారు.

ప్రభుత్వం వైఖరి ఇంజనీరింగ్ సిబ్బంది తిరిగి పనిలో చేరడానికి "దోహదకారిగా" లేనందు కార్యాచరణ సంఘం ఒక ప్రకటనలో పేర్కొంది.

సిబ్బంది పనిలో చేరగానే వేతనాల పట్టికలు మినహా ఇంజనీర్ల కొర్కెలన్నిటి ప్రభుత్వం పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి విలేకరులతో చెప్పారు.

కొనారిక్ సూర్య దేవాలయాన్ని అంతర్జాతీయ యాత్రా కేంద్రంగా అభివృద్ధిచేయడానికి నార్లవ ప్రణాళికలో తగిన నిధులు కేటాయించాలని ఒరిస్సా ప్రభుత్వం కేంద్రాన్ని కోరినట్టు భువనేశ్వరి వార్త.

# విపణి వీధి

### బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబర్ 21—

| | |
|---|---|
| వెండి 1 కిలోగ్రాము | 868.00 |
| " 10 గ్రాములు | 8.70 |

### కొబ్బరికాయలు [1000]

| | |
|---|---|
| విజయవాడలో | 460.00 |
| పాలకొల్లులో | 440.00 |
| అమలాపురంలో | 420.00 |

### ధాన్యం

| | |
|---|---|
| అక్కుమ్ము | 81.13 |
| వెంబర్లు | 87.13 |

### నిత్యం

| | |
|---|---|
| అక్కుమ్ము | 66.50 |
| వెంబర్లు | 78.02 |

### అపరాలు

| | |
|---|---|
| కందులు | 144.00 |
| మినుములు | 170.00 |
| పెసలు (కొత్తవి) | 127.00 |
| శనగలు | 175.00 |
| వేరుశనక్కాయ | 117.39 |
| వేరుశనగ పప్పు | 187.50 |
| వేరుశనగ నూనె | 356.70 |

### మద్రాసు మార్కెట్

(పెనింగ్)

మద్రాసు, సెప్టెంబర్ 21—

| | |
|---|---|
| వేరుశనగ నూనె | 325.00 |
| వేరుశనగ పిండి | 40.00 |

### తెనాలి రోటరీ క్లబ్బు సభ్యుల సమావేశం

తెనాలి, సెప్టెంబరు 21—రోటరీక్లబ్బులు సక్రమ మార్గంలో పనిచేస్తున్నవని 315 రోటరీ జిల్లా గవర్నరు శ్రీ శ్రీపాదరావు కిల్వాడి 17 వ తేదీరాత్రి ఇక్కడ రోటరీ క్లబ్బులో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఇండియాలో మొట్టమొదటి రోటరీ క్లబ్బును 1919లో స్థాపించడం జరిగిందని, ప్రస్తుతం ఇప్పుడు 410 క్లబ్బులు వున్నాయని అయన వివరించారు.

డాక్టరు కె వీరయ్య చౌదరి పలికిలకు స్వాగతం చెప్పారు. శ్రీ పి. వి. నరసింహారావు శ్రీ కిల్వాడీని పలికిలకు పరిచయం చేశారు. శ్రీ టి. వి. కొత్త క్లబ్బు ఏర్పాటుచేస్తున్న తీరును గురించి వివేదికను చదివారు.

గవర్నరు శ్రీ కిల్వాడీకి శ్రీమతి కమల కిల్వాడీకి డాక్టరు వీరయ్యచౌదరి క్లబ్బుతరపున మెమెంటోలను సమర్పించారు.

శ్రీ కె. ఎస్. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.


ఉచిత బహుమతులు పొందండి!

రాజమండ్రి గోదావరి పుష్కర ఎగ్జిబిషన్ లో

# చాంపియన్ పెన్

స్టాలుకు (నం. 9 - స్పెషలు) విచ్చేసి చాంపియన్ పెన్ కొన్న ప్రతి ఒక్కరికి ఒక ఇంకు ఫిల్లర్, ఒక బహుమతి కూపను ఇస్తారు. ఎగ్జిబిషన్ అయిదు రోజులు పైబడి కలిపి క్రింది బహుమతులు ఇవ్వబడును.

1. రాలీ సైకిలు
2. ఉషా కుట్టు మిషను
3. సోపా కమ్ బెడ్
4. శ్రీ వెంకటేశ్వరస్వామి వెంగి పాలో ఫోటో
5. సెయిన్ లెస్ స్టీలు నీళ్ళ గ్లాసు
6. కలంకారి పిల్లో కవర్
7. వరకట్ కుర్చీ
8. కుర్చీ
9. సెయిన్ లెస్ స్టీలు వాటర్ జగ్
10. చాంపియన్ మినీ పెన్సు, ఆటోమాటిక్ పెన్సు సెట్టు.

పుష్కర ఎగ్జిబిషన్ వున్నంతవరకే మీకీ అవకాశమున్నది. ఇంత మంచి అవకాశాన్ని పోగొట్టుకోకండి! నేడే చాంపియన్ పెన్ స్టాల్లో పెన్నుకొని మీ బహుమతి కూపను పొందండి.

తయారు చేయువారు:

గుజరాత్ ఇండస్ట్రీస్ (పి) లిమిటెడ్

4-1-704 జామ్‌బాగ్ రోడ్, హైదరాబాద్.

KIRON





పుష్కలమైన పంటకు ముఖ్యమైనది!

పుష్కలమైన పంటకు క్రమమైన నీటి సరఫరా, తప్పనిసరి అయినది. కనుక నీటి సరఫరా క్రమముగా ఉండుటకు మీ పంపుసెట్టుయొక్క మోటారు పాడవకుండా రక్షణ యిచ్చే స్టార్టరు ఉండాలి. ఇలా మీరు హెచ్చు పంటను పండించుకోవాలంటే ఎమ్‌కె 1 డైరెక్ట్-ఆన్-లైన్ రకపు లేక స్టార్-డెల్టా రకపు ఎల్‌టి-ఎల్‌కె స్టార్టర్లలో ఒక దానిని ఎంచుకోండి.

ఇమిడికైన మరియు సొగసైన ఎల్‌టి-ఎల్‌కె స్టార్టరు మీ మోటారుకు పూర్తి రక్షణను యిస్తుంది. ఓవర్‌లోడింగ్ జరిగినపుడు లేక నష్టయి ఓల్టేజి తక్కువగా ఉన్నప్పుడు యీ స్టార్టరు తక్షణమే తప్పకుండా ట్రిప్ అయి, మోటారుకు ప్రసరించే కరెంటును ఆగిపోయేలా చేసి, దానిని కాలిపోకుండా ఉంచుతుందని మీరు నమ్మవచ్చును.

ఎల్‌టి-ఎల్‌కె స్టార్టరులోని రహస్యము ఏమిటి? దానియొక్క ప్రతి ఓవర్‌లోడ్ రిలే ఖచ్చితముగా కేలిబ్రేట్ చేయబడింది మరియు ప్రతీది ఆటోమేటిక్ ఇన్‌స్టలేంచీ మీద పరీక్షింపబడినది. ఇంతే కాకుండా, యీ రిలే చేతితో రీ-సెట్ చేసే రకముది కనుక ఓవర్‌లోడ్‌ను నిశ్చయముగా తెలుపుతుంది.

ఎల్‌టి-ఎల్‌కె స్టార్టరుయొక్క యింకొక ముఖ్యమైన అంశము దాని దృఢమైన కాయిల్. ఈ కాయిల్ వాక్యూమ్ ఇంప్రెగ్నేట్ చేయబడి లేక చేయబడింది. ఇంకా, దాని మీద 4000 ఓల్టుల ఇంపల్స్ పరీక్ష కూడ జరపబడింది. ఇటువంటి కఠినమైన పరీక్ష ఏ యితర స్టార్టర్ కాయిల్ మీద జరపబడదు.

కనుక, మీ పంపుసెట్టుయొక్క మోటారుకు రక్షణ కలిగించుటకు ఎల్‌టి-ఎల్‌కె మోటార్ స్టార్టర్లనే కావాలనండి. టైప్ ఎమ్‌కె 1 డైరెక్ట్-ఆన్-లైన్ స్టార్టర్లు 7.5 హార్స్ పవర్ వరకు మోటార్లకు, స్టార్-డెల్టా స్టార్టర్లు 15 హార్స్ పవర్ వరకు మోటార్లకు లభిస్తున్నాయి.

స్విచ్‌గియర్ డివిజన్

లార్సెన్ & టూబ్రో లిమిటెడ్ LK

పి.బి. బాక్స్ 278, బొంబాయి-1. పి.బి. బాక్స్ 818, కలకత్తా-16. పి.బి. బాక్స్ 328, న్యూ ఢిల్లీ-1. పోస్ట్ బ్యాగ్ నెం. 5247, మద్రాసు-2.

KSWT 784











| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆంధ్ర | — | జోతి పిక్చర్సు | సీడెడ్ | — | నవధారా ఫిలిమ్సు |
| నైజాం | — | ఉషా ఫిలిమ్సు | మైసూరు | — | శివశంకర ఫిలిమ్సు |


అధికారం పొందిన స్టాకిస్టులు: కేశర్ & రావు కాన్వెంటుపేట విజయవాడ-1. యునైటెడ్ ఇంజనీరింగు కార్పొరేషన్, సికింద్రాబాద్ & విశాఖపట్నం. శ్రీ రామా మోటార్ & జనరల్ స్టోర్స్, అనంతపురం.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-4
Editor : Maria Venkateswararao